# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 409 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.11.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్న జి హెచ్ ఎం సి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదలు, సామాన్యులకు ఆహారం అందించేందుకు జి హెచ్ ఎం సి ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోంది. ఇందు కోసం కొత్త కంటైనర్లు ఏర్పాటు చేస్తోంది. 139 ప్రాంతాల్లో రూ.11.43 కోట్లతో కంటనైనర్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి. క్యాంటీన్లలో లంచ్‌తో పాటు త్వరలో రూ.5కే అల్పాహారం అందించనుంది. ఒక్కో టిఫిన్ తయారీకి రూ. 19 ఖర్చవుతుందని అంచనా వేయగా, లబ్ధిదారుడి నుంచి రూ. 5 వసూలు చేసి, మిగిలిన రూ. 14ను జి హెచ్ ఎం సి సబ్సిడీగా భరించనుంది.

## చేనేత రుణాలపై మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

తెలంగాణ చేనేత కార్మికులకు సంబంధించిన వ్యక్తిగత రుణాల వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులను ఆదేశించారు. అలాగే లబ్ధిదారుల ఖాతాలలో రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయాలన్నారు. హైదరాబాద్‌లో గురువారం చేనేత జౌళిశాఖ అధికారులతో తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పోరేషన్ల నుంచి ఏడాదికి అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోనే ఆర్డర్లు తెప్పించుకోవాలన్నారు.

## సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

ఆంధ్రప్రదేశ్ ఏపీ సీఎం చంద్రబాబుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా లేఖ రాసారు. భద్రాచలానికి అనుకొని ఉన్న ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని ఆమె లేఖలో పేర్కొంది. రాష్ట్రం విడిపోయేటప్పుడు ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను అన్యాయంగా చీకటి ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రాలో కలుపుకున్నారని, దీంతో లోయర్ సీలేరు పవర్ ప్లాంట్‌ను ఆక్రమించుకుని తెలంగాణలో కరెంట్ కష్టాలకు కారకులయ్యారని అంటూ ఆమె ఆరోపించారు.

## మంత్రి ఉత్తం పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ!




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 10**


తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై నాంపల్లి కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కోడ్ ఉల్లంఘించి ట్రాఫిక్ జామ్ చేసిన కేసులో విచారణకు హాజరుకాకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. తదుపరి విచారణ జూలై 16న జరగనుంది, దీనికి ఉత్తమ్ తప్పకుండా హాజరుకావాలని కోర్టు ఆదేశించింది.

### ఆ ఐదు పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయండి

హైదరాబాద్ బ్యూరో : రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గురువారం ఆమె లేఖ రాశారు. పోలవరం ముంపు పేరుతో 2014లో చీకటి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని తెలిపారు. దీంతో భద్రాచలం పట్టణంలో అంతర్భాగంగా ఉన్న యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్త పట్నం గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగమయ్యాయన్నారు. రాముల వారు తెలంగాణలో ఉంటే వారి భూములు పురుషోత్త పట్నంలో ఉండడంతో అవి కబ్జాకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఆ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, విద్య, వైద్యం కోసం వందల కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.

## ములుగు జిల్లాలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం..!

### పట్టణ ప్రజల ఫిర్యాదులకు పట్టించుకోని వ్యవస్థ..!





**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూలై 10:**

జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇలా సామాన్యులు ఎన్ని కష్టాలు పడుతున్నారు ఒక్కసారి ఆలోచించాలని జిల్లా కలెక్టర్ ని చుంచు కుమార్ ప్రత్యక్షంగా ప్రశ్నించారు

ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండలం లోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఏప్రిల్ 15వ తేదీన ఇంటి నెంబర్ కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారికంగా దరఖాస్తు చేసుకున్నా, ఇప్పటికీ స్పందన లేకపోవడం స్థానికులలో తీవ్ర ఆవేదనకు దారి తీసింది.

దరఖాస్తు చేసిన వ్యక్తి పలు మార్లు గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్‌ను కలిసినప్పటికీ, ఆయన వ్యవహారంలో ఆసక్తి లేకుండా సమాధానం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడు.

ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి స్వయంగా కలసి వివరాలు తెలియజేయగా, వారు వెంటనే ప్రవీణ్‌ను ఫోన్‌లో సంప్రదించి ం దరఖాస్తుదారుల పత్రాలు పరిశీలించి, ఎవరి డాక్యుమెంట్లు, వివరాలు సరైనవో వారి పేరుతో ఇల్లు ట్రాన్స్ఫర్ చేసి ఇంటి నెంబర్ ఇవ్వాలని సూచించారు. అయినప్పటికీ, ఇప్పుడు మూడు నెలలు దాటుతున్నా సెక్రటరీ ప్రవీణ్ నుంచి స్పందన లేకపోవడం గమనార్హం.

ఈ చర్యలన్నీ ప్రజలలో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని పేర్కొంటూ, ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ ం ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండించారు. ఆయన జిల్లా కలెక్టర్‌ను తక్షణమే స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే, బీసీ, ఎస్సీ, ఎస్టీ జిల్లా నాయకులు కట్కూరి సందీప్, నంగారా బేరి లంబాడకుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గణేష్ నాయక్ లు కూడా ఈ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించారు.

పట్టణ ప్రజలకు తక్షణమే న్యాయం జరిగేలా, దరఖాస్తు పెట్టుకున్నవారిని సమీక్షించి, సరైన డాక్యుమెంట్ల ఆధారంగా వారికి ఇంటి నెంబర్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

## మ.2 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశంలోకల్ ఎలక్షన్స్‌పై క్లారిటీ వచ్చే ఛాన్స్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 10**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర మంత్రి వర్గం సమావేశం కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, రిజర్వేషన్ల ఖరారు, రాజీవ్ యువ వికాసం స్కీమ్, బనకచర్ల అడ్డుకోవడంపై స్టేట్ యాక్షన్ ప్లాన్, ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి, అడ్మిషన్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్లు, మెడికల్ కాలేజీల స్థితిగతులు, డ్రగ్స్ నియంత్రణ, సన్నబియ్యం పంపిణీ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపైనా సమీక్షించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగే అవకాశం ఉంది. సెప్టెంబరు 30 నాటికి పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలన్న హైకోర్టు, 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఇదివరకే ఆదేశించింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల దస్త్రం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నందున ఎలా ముందుకెళ్లాలనే అంశంపై మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఈ నెల 14న రేషన్‌కార్డుల పంపిణీ ప్రారంభించాలని ప్రభుత్వం



నిర్ణయించినందున రేషన్ కార్డులు, బియ్యం పంపిణీపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. నాలుగు గోశాలలు నిర్మించేందుకు సిద్ధం చేసిన ప్రతిపాదనలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గిగ్ వర్కర్ల సంక్షేమానికి రూపొందించిన ముసాయిదా బిల్లు, స్టాంప్ డ్యూటీ సవరణ ప్రతిపాదనలపైనా కేబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలనే అంశంపై సమావేశంలో చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది.

## స్థానిక ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు

**నేడు క్యాబినెట్ భేటీలో చర్చ ప్రధానంగా వీటి పైనే**

**గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్, జీవో జారీకి అవకాశం!**

**బనకచర్ల, రాజీవ్ యువ వికాసంపైనా చర్చ**

**హైదరాబాద్, జూలై 10 రాష్ట్ర మంత్రివర్గం గురువారం భేటీకానుంది.**

**హైదరా బాద్ నివాస్ న్యూస్ జూలై 10**

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు అం శాలను క్యాబినెట్ చర్చించనుంది. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారు. హైకోర్టు ఇచ్చిన గడువు మేరకు వారం రోజుల్లో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేయాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అయితే బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవలే అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఇది కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్న అంశంపై సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్‌ను జారీ చేయించి, జీవోను



తీసుకురావాలని యోచిస్తోంది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి, ఒక నిర్ణయానికి రానున్నారు. వివాదాస్పదమైన బనకచర్ల ప్రాజెక్టుపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. నికరజలాలు కాకుండా సముద్రంలో వృథాగా కలిసే వరద నీటిని తెలుగురాష్ట్రాలు వినియోగించుకుందామం టూ ఏపీ సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు.

(మిగతా 5 లో)

## పరకాల డిపోలో ఎంప్లాయ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల గురించి పరిష్కరించాలని వినతి పత్రం...



**హనుమకొండ జిల్లా 11నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఈరోజు గ్రీవెన్స్ లో భాగంగా టి జి ఎస్ ఆర్ టి సి పరకాల డిపో నందు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫర్ కమిటీ వారు పరకాల డిపో కార్మికుల యొక్క సమస్యల పరిష్కారానికి మెమొరండమును ఇంచార్జ్ సూపర్డెంట్ చందర్ కి ఆఫీసులో అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ లావుడియా గోవర్ధన్ నాయక్, కమిటీ సెక్రటరీ ఈ.ఆర్ ప్రసాద్, కోశాధికారి ఎం సునీత మరియు గ్యారేజ్ సెక్రటరీ ఏ కె స్వామి మొదలైన వారు పాల్గొన్నారు....


## పరకాల డిపోలో ఎంప్లాయ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల గురించి పరిష్కరించాలని వినతి పత్రం...





**హనుమకొండ జిల్లా 11నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఈరోజు గ్రీవెన్స్ లో భాగంగా టి జి ఎస్ ఆర్ టి సి పరకాల డిపో నందు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫర్ కమిటీ వారు పరకాల డిపో కార్మికుల యొక్క సమస్యల పరిష్కారానికి మెమొరండమును ఇంచార్జ్ సూపర్డెంట్ చందర్ కి ఆఫీసులో అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ లావుడియా గోవర్ధన్ నాయక్, కమిటీ సెక్రటరీ ఈ.ఆర్ ప్రసాద్, కోశాధికారి ఎం సునీత మరియు గ్యారేజ్ సెక్రటరీ ఏ కె స్వామి మొదలైన వారు పాల్గొన్నారు....


## వ్యవసాయ డిగ్రీ కోర్సుల వైపు విద్యార్థులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

వెటర్నరీ డిగ్రీలో ఒకో సీటుకు 30మంది విద్యార్థులు దరఖాస్తు ప్రభుత్వ ఉద్యోగాలకు అనువైన కోర్సులని పలువురి ఆసక్తి హైదరాబాద్, జూలై 10 వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సులకు క్రమక్రమంగా డిమాండ్ పెరుగుతున్నది. రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ, ఉద్యాన శాఖల్లో విస్తరణ అధికారులు, పశువైద్యశాఖలో వెటర్నరీ అసిస్టెంట్ల పోస్టులు భర్తీ చేస్తారన్న ఆశతో విద్యార్థులు వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సుల్లో చేరుతున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లభించకున్నా.. వ్యవసాయంలో వస్తున్న ఆధునిక పద్ధతులతో కన్సల్టెన్సీలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఈ కోర్సుల వైపు విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నట్టు వర్సిటీ అధికారులు అంచనా వేస్తున్నారు. వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సుల్లో విద్యార్థుల పోటీ పెరిగింది. 2019లో మొత్తం 848 సీట్లు భర్తీ అయ్యాయి. 2024లో మొత్తం 1,696 సీట్లు భర్తీ అయినట్టు అధికారులు తెలిపారు. ఈ ఏడాది 1,500 సీట్ల భర్తీకి వర్సిటీ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయగా.. ఇప్పటికే 10,665 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు. వెటర్నరీ డిగ్రీలో 193 సీట్లకు ఒకో సీటుకు 30 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. గత నెలలోనే దరఖాస్తుల గడువు ముగిసినప్పటికీ.. విద్యార్థులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 18 వరకు గడువు పొడిగించినట్టు అధికారులు వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మంత్రివర్యులు.డాక్టర్ వాకిటి శ్రీహరి. ఆదేశ మేరకు అదేవిధంగా.. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలం కొత్తపల్లి లోఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణానికి గురువారం ముగ్గు వెయ్యడం అదేవిధంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అన్ని విధాలుగా సహకరిస్తాం గ్రామపంచాయతీ కార్యదర్శి శివ సార్ " ఆర్ నరసింహ కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లబ్ధిదారులతో పూజా కార్యక్రమాలు నిరూపించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అదేవిధంగా గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

మండపేట : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర అంచనాల సంఘం కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట డాక్టర్ పాలడుగుల సత్యవతి చంద్రమౌళి జెడ్పి బాలిక ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి తేల్చుకుందాం రేవంత్ రెడ్డికి కవిత సవాల్




**హైదరా బాద్ నివాస్ న్యూస్ జూలై 10**

మహిళలకు ఇచ్చిన హామీలపై పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చిద్దామన్న కవిత ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని తీవ్ర విమర్శ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న రైల్ రోకోకు పిలుపు భద్రాచలం ఐదు గ్రామాల సమస్యపై మంత్రి తుమ్మల చొరవ చూపాలని సూచన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, మహిళలందరితో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదేపదే కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని కోరడాన్ని ప్రస్తావిస్తూ, తాము చర్చకు సిద్ధమంటూ ప్రతి సవాల్ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి సమావేశంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి? పింఛన్ల పెంపు సంగతేమిటి? ఈ అంశాలపై చర్చించేందుకు మేం సిద్ధం. మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి, తేల్చుకుందాం" అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని, ఆయన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ మాట నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా 'రైల్ రోకో' నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీల సమస్యను ప్రస్తావించిన కవిత, వాటిని తెలంగాణలో విలీనం చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని కోరారు. పురుషోత్తపట్నంలో భద్రాచలం ఆలయ భూముల పరిశీలనకు వెళ్లిన ఈవో రమాదేవిపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడని ఆమె వ్యాఖ్యానించారు.

## కృష్ణానదిలో ప్రమాదకర స్థాయిలో పడవ ప్రయాణం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం.కృష్ణానది ఒడ్డున వెలసిన కురుపురం శ్రీపాద వల్లభ క్షేత్రం వద్ద కృష్ణా నదిలో పడవ ప్రయాణాలు ప్రమాదకరంగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పడవపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. ఆషాఢ గురుపౌర్ణమి సందర్భంగా కృష్ణానది మధ్యలో ఉన్న దత్త క్షేత్రానికి తరలి వెళ్తున్నారు. వారికి లైఫ్ జాకెట్లు లేకుండా ప్రమాదకర స్థితిలో ప్రయాణం సాగిస్తున్నారని, ప్రమాదం పొంచి ఉందని స్థానికులన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయాలి : టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్



**నివాస్ న్యూస్ కామేపల్లి**

కామేపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జరపల దేవసింగ్ మరియు బోడ దసరు సమక్షంలో తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు మరియు గిరిజన నిరుద్యోగులకు స్థానికత ఆధారంగా ఉద్యోగ నియమకాలు జీ ఓ నెం:3 ద్వారా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ ని అమలు చేయాలని,రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఉద్యోగులకు ఐదు పెండింగ్ డీఏ లను ప్రకటించాలని, ఉపాధ్యాయులకు బదిలీతో కూడిన పదోన్నతులు కల్పించాలని, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు మరియు భాషా పండితుల పోస్టు అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గురు పౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం -కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి





బొల్లారం: జులై 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి) మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. తల్లి తండ్రుల తర్వాత స్థానం కేవలం గురువులకే దక్కడం వెనుక వారి నిస్వార్థ సేవ మాత్రమే అని బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. సమాజంలో గురువు పాత్ర కీలకమని భావితరాన్ని నిర్మించేది గురువులే అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ అతను ఏదో క్రొత్త విషయాన్ని నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్తంగా గురువు పాత్ర ఉంటుందని, కానీ ఆ గురువుని మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యనభ్యసించినప్పుడు మాత్రమేనని అన్నారు. కానీ తను నేర్చుకునే ప్రతి అంశంలో దాగి ఉన్న గురువును కూడా గుర్తుంచుకుని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కేజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో టి రవీందర్ రెడ్డి సీనియర్ నాయకుడు జనరల్ సెక్రటరీ అఖిల్ మోహిత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ మిని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి అదనపు కలెక్టరు హాజరైనారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 10నివాస్ న్యూస్ ప్రతినిధి:- చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి రోడ్డు ప్రమాదాలను నివారించడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు, జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఛైర్మన్ రాధికాగుప్తా అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ మిని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి అదనపు కలెక్టరు హాజరైనారు. జిల్లాలోని సమస్యాత్మకమైన, మరమ్మత్తులు అవసరమైన రోడ్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అదనపు కలెక్టరు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి రోడ్డు ప్రమాదాలను నివారించడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. గత సమావేశంలోని సమస్యలను ఎంత వరకు పరిష్కరించారు, ఇంకాఎన్ని పెండింగ్ లో ఉన్నవి అని సంబంధిత అధికారులను, మున్సిపల్ ఆధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట ఎలక్ట్రిక్ పోల్స్ ను షిఫ్ట్ చేసిరోడ్డు విస్తీర్ణం పెంచాలని, రోడ్డు ఇరు వైపుల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు ఆదేశించారు.జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి అక్కడ అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని, అవసరమైన చోట స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న చిన్న మరమ్మత్తులను మున్సిపల్ కమీషనర్లు తమ వద్ద ఉన్న నిధులతో పూర్తి చేయాలని సూచించారు. రోడ్ల పై వర్షం నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పై ఎక్కువ ప్యాచ్ వర్క్ చేయకుండా అవసరమైన మేరకు కొత్త రోడ్లను నిర్మించాలని తెలిపారు.రోడ్ల నిర్వహణకు గాను భారీ మరమ్మత్తులకు, నిర్మాణలకు అవసరమైన మంజూరు అనుమతులను సంబంధిత శాఖల అధికారుల ద్వారా తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులకు పరిహారం ఎంత మందికి అందాయి, ఇంకా ఎంత వరకు పెండింగ్ లో ఉన్నవని అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు భద్రత సమస్యల పై మున్సిపల్ అధికారులకు తగు సూచనలు సలహాలను అదనపు కలెక్టరు అందించారు. జిల్లాలో రహదార్లపై ప్రమాదాలు తగ్గించడానికి ట్రాఫిక్ పోలీసు వారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లను అదనపు కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్లు మరియు భవనాల అధికారి, జిల్లా రవాణా అధికారి, ట్రాఫిక్ అదనపు డిసిపి, ఎసిపి సైబరాబాద్, కూకట్పల్లి, మేడ్చల్, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు......

## ముఖ్యమంత్రి చంద్రబాబు తిన్న ప్లేట్ ను స్వయంగా తీసిన మంత్రి నారా లోకేశ్

**శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం**

**పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం, మంత్రి సహపంక్తి భోజనం**

**డాక్టర్ అవుతానన్న విద్యార్థినికి అండగా ఉంటానని లోకేష్ భరోసా**

**ఇస్రో శాస్త్రవేత్త కావాలన్న మరో విద్యార్థినిని అభినందించిన మంత్రి**

**మహిళలను కించపరిచే పదాలు వాడొద్దని లోకేశ్ పిలుపు**

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 10**




తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు భోజనం చేసిన ప్లేటును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా తీసి తన వినమ్రతను చాటుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఈ ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. తండ్రి పట్ల కుమారుడిగా, ముఖ్యమంత్రి పట్ల మంత్రిగా ఆయన చూపిన గౌరవం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. కొత్తచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వారు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సహపంక్తి భోజనంలో సీఎం, మంత్రులతో పాటు విద్యార్థులు ఒకేచోట కూర్చొని భోజనం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. భోజనం ముగిసిన తర్వాత, చంద్రబాబు లేవగానే ఆయన తిన్న ప్లేటును లోకేశ్ స్వయంగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. 9వ తరగతి చదువుతున్న సి. అంజలి అనే విద్యార్థిని, ఆమె తల్లి రాధమ్మను పలకరించి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తాను డాక్టర్ కావాలనుకుంటున్నానని అంజలి చెప్పగా, ఆమె చదువుకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఇస్రో శాస్త్రవేత్త కావాలనే లక్ష్యంతో ఉన్న బిందుప్రియ అనే మరో విద్యార్థినిని ఆయన అభినందించారు. ఇటీవలి కేబినెట్‌లో 'ఏపీ స్పేస్ పాలసీ'కి ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళలను కించపరిచే పదజాలాన్ని ప్రతి ఒక్కరూ మానుకోవాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల డిమాండ్

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 10**

దేశవ్యాప్తంగా 30 కోట్ల కార్మికులను కట్టుబానిసల్లా మార్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ అన్యాయానికి పాల్పడుతోందని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదరు వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం కార్మికుల వ్యతిరేకంగా తీసుకున్న ఈ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినం హక్కును రద్దు చేయడం అన్యాయమన్నారు.



## కె.ఎల్.ఆర్ యాజమాన్యం సౌజన్యంతో పాల్వంచ బోల్లోరిగూడెం పాఠశాలకు బెంచీల వితరణ





**నివాస్ న్యూస్ పాల్వంచ**

నేడు లక్ష్మారెడ్డి గారి జయంతి సందర్భంగా కె ఎల్ ఆర్ చైర్ పర్సన్ కె నాగమణి గారి చేతుల మీదుగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచ బోల్లోరిగూడెం పాఠశాలకు పది బెంచీలను డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెఎల్ఆర్ గ్రూప్ చైర్మన్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం లక్ష్మారెడ్డి ఎంతో చేశారని గిరిజన అభివృద్ధి కోసం విద్యాసంస్థలను నెలకొల్పి గిరిజన అభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న కేఎల్ఆర్ యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్.ఆర్ డైరెక్టర్లు మురళి కుమార్ మరియు కాశీ విశ్వనాథం,కె ఎల్ ఆర్ విద్యాసంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ బెంచెస్ వితరణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మి మరియు సిబ్బంది పిడి ఏ.నగేష్,బి. చెన్నారావు, బి.కిషన్, యం.గంగా. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పబ్‌లు, క్లబ్ లు కాదు అసెంబ్లీకి రండిసీఎం రేవంత్ స్ట్రాంగ్ కౌంటర్




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 10**

కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్?ను ఆహ్వానించానని.. ప్రతిపక్ష నేత సభకు రావాలని సూచన చేశా కానీ సవాల్ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వీధుల్లో, క్లబుల్లో, పబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చకు రమ్మన్నాం. కానీ ఒకాయన (కేటీఆర్) ప్రెస్ క్లబ్?కి వెళ్లి చర్చకు రమ్మని సవాల్ చేశారని ఫైర్ అయ్యారు. ఆయన పేరు ఎత్తడం కూడా నా స్థాయికి తగదని.. ఇకనైనా వీధులు, పబ్బులు, క్లబ్బులు కాకుండా చట్ట సభలకు చర్చకు రావాలన్నారు బుధవారం (జులై 9) ప్రజా భవన్?లో కృష్ణా, గోదావరి జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పీపీటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక 10 ఏళ్లు కేసీఆరే సీఎంగా ఉన్నారు. నీటి పారుదల శాఖకు కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులే మంత్రులుగా ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని కేసీఆర్ సంతకం చేశారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవంటూ గోదావరి నీళ్లు కూడా రాయలసీమకు తరలించుకోండని జగన్?కు సలహా ఇచ్చారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని ప్రకటించిందే కేసీఆర్. కృష్ణా పరివాహక ప్రాంతంలో రైతులకు కేసీఆర్ మరణశాసనం రాశారు" అని విమర్శించారు. రాష్ట్రంలోకి కృష్ణా ప్రవేశించిన చోటే నీటిని ఒడిసి పట్టుకోవాల్సిందని.. జురాల నుంచే తెలంగాణకు నీళ్లు తెచ్చుకునేది ఉంటే రాష్ట్రం మరోలా ఉండేదని అన్నారు. అనాడు చిన్నారెడ్డి జురాల విషయం చెప్తే.. నిండు సభలో కేసీఆర్ అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆంధ్రవాళ్లు శ్రీశైలం వెనకాల పోతిరెడ్డి పాడు నుంచే నీటిని తోడేస్తున్నారన్నారు. కుల్వకుర్తి ఎత్తిపోతలకు ఇప్పటికీ నీటి కేటాయింపు లేదని. కృష్ణాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీఆర్ఎస్ మాట్లాడుతోందని ఫైర్ అయ్యారు.

## బెట్టింగ్ యాప్ వ్యవహారంలో 29 మంది సినీ సెలబ్రిటీలపై కేసు నమోదు చేసిన ఈడీ



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 10**

ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రాణా దగ్గుబాటి, మంచు లక్ష్మీ, ప్రకాష్ రాజ్, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, ప్రణీత సుభాష్, యాంకర్ శ్రీముఖి, యాంకర్ శ్యామల, యూట్యూబర్లు హర్షా సాయి, బయ్యా సన్నీ యాదవ్, లోకల్ బాయ్ నాని లతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసిన ఈడీ హైదరాబాద్ – సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా, పీఎంఎల్ఏ కింద వీరిని విచారించనున్న ఈడీ సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్లు, ఇన్‌స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్స్, బీటింగ్ కంపెనీలపై కేసు నమోదు చేసిన ఈడీ అధికారులు.


## శ్రీసత్యసాయి జిల్లాలో నేడు చంద్రబాబు పర్యటన



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 10**

కొత్తచెరువులో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సత్యసాయి జిల్లాలో ప్రారంభించనున్న చంద్రబాబు,లోకేష్ సత్యసాయి మహాసమాధిని దర్శించుకోనున్న చంద్రబాబు

## ఏపీలో పురమిత్ర యాప్.. సమస్యలకు చెక్




**అమరావతి నివాస్ న్యూస్ జూలై 10**

ఏపీలో మున్సిపల్ శాఖ పురమిత్ర యాప్ ను ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ను డౌన్ లోడ్ చేసుకుని స్మార్ట్ఫోన్లో అక్కడి సమస్య తీవ్రత తెలిసేలా ఫొటోలు తీసి అప్లోడ్ చేస్తే చాలు.. సిబ్బంది 24 గంటల వ్యవధిలో సమస్యను పరిశీలించేందుకు వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 15న యాప్ను ప్రారంభించగా.. మూడున్నర నెలల్లో 10,421 సమస్యలపై ప్రజలు స్పందించారు. వీటిలో ఇప్పటి వరకు 9,889 పరిష్కారమయ్యాయి.

## శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగం




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 10**

పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నాను నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేస్తాననే ధైర్యం కొత్తచెరువులో ఇచ్చారు పాఠశాలలు పవిత్ర దేవాలయాలు మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని ఇచ్చే పుణ్యక్షేత్రం పాఠశాల చదువుకుని పైకి వచ్చినవారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలి విద్యావ్యవస్థను అద్భుతంగా నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేశ్ కు అభినందనలు ఎవరినైనా మర్చిపోతాం కానీ. టీచర్లకు మరచిపోలేం తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుది పనుల్లో పడి పిల్లల్ని మర్చిపోతున్నాం.. లోకేశ్ చదువుకునే రోజుల్లో ఎప్పుడూ పేరెంట్స్ మీటింగ్?కు వెళ్లలేకపోయా. పిల్లలకు సంబంధించిన ప్రతివిషయంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి. నేను మహిళా పక్షపాతాని. ఏ పని చేసినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేస్తాను సీఎం చంద్రబాబు


## అమరావతి నిర్మాణం కూటమికి సాధ్యం కాదు

పల్నాడు జిల్లా : కూటమి ప్రభుత్వ మోసాలను తెలిపే బాబు షూరిటీ %-% మోసం గ్యారంటీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైసిపి శ్రేణులకు ఆ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రూ.2.70 లక్షల కోట్లను పథకాల రూపంలో వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రజలకు అందించామని, అయితే వాలంటీర్ల ద్వారా పథకాలు ఇవ్వడంతో నాయకులకు ప్రజలతో సంబంధం తెగిపోయిందని చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీల పేరిట ప్రజలను మోసం చేసిందన్నారు. తల్లికి వందనం పథకం 30 లక్షల మందకి పైగా ఇవ్వలేదని, ఉచిత బస్సు పథకం జిల్లా వరకు పరిమితమంటున్నారని, పి4 ద్వారా పథకాలకు పంగనామం పెట్టారని అన్నారు. పి4 ఆచరణ సాధ్యం కాదన్నారు. క్వాంటం వ్యాలీ అని కొత్త పల్లవిని సిఎం ఎత్తుకున్నారని, అది అమెరికాలోనే ఇంతవరకు రాలేదని, ఆంధ్రాలో ఏ రకంగా వస్తుందని ప్రశ్నించారు.

## గురు పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సతీమణి. వాటిటి లలిత

**గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః**





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గ. గురు పూర్ణిమ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత పూజల అనంతరం ఆలయ కమిటీ అర్చకులు మంత్రిగారి సతీమణికి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్,మండల అధ్యక్షులు గణేష్ కుమార్ ,పూజ శివ, హేమ సుందర్ ,వాకిటి శ్యామ్ ,వాకిటి హనుమంతు , నాగరాజ్, ఓబ్లేష్,కావలి తాయప్ప, వేణు గౌడ్ మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఎవ్వరికీ తాకట్టు పెట్టం

**ఎంతటి వారొచ్చినా నిటారుగా నిలబడి కొట్లాడుతం**
**దేవుడే ఎదురుగా వచ్చి నిలబడినా ఎదురించి ప్రజలకు అండగా నిలబడతం**
**ప్రజల హక్కులను తాకట్టు పెట్టంసీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 10**




"కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఎవ్వరికీ తాకట్టు పెట్టం. ఎంతటి వారొచ్చినా నిటారుగా నిలబడి కొట్లాడుతం. దేవుడే ఎదురుగా వచ్చి నిలబడినా ఎదురించి ప్రజలకు అండగా నిలబడుతాం. తెలంగాణ ప్రజల్లో శాశ్వతంగా, గొప్పగా నిలిచిపోయే విధంగా మా విధానం ఉంటుంది. ప్రజల హక్కులను తాకట్టు పెట్టం.." అని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు ప్రజలు ఒక విశ్వాసం, నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారు. తెలంగాణ ప్రజల హక్కుల విషయంలో దేవుడే వచ్చి ఎదురుగా నిలబడినా దేవుడినైనా ఎదురించి తెలంగాణ ప్రజల తరఫున నిలబడుతం. కృష్ణా, గోదావరి జిలాల్లో తెలంగాణ హక్కుల విషయంలో ఎవ్వరూ అధైర్య పడొద్దు అని భరోసానిచ్చారు. కృష్ణా, గోదావరి నదీ జలాలు,వినియోగం, వివాదాలు అన్న అంశంపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై జ్యోతీరావు పూలె ప్రజా భవన్‌లో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు. కృష్ణా జలాలపై గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలతో పాటు ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు ప్రాధాన్యత, దాన్ని తర్వాత క్రమంలో తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు స్థల మార్పు, తదనంతర పరిణామాలపై మంత్రి మరో ప్రజెంటేషన్ రూపంలో సమగ్రంగా వివరించారు. మేడిగడ్డలో నీటిని నిలువ చేస్తే ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలోని అంశాలను విడమరిచి చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ… కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో జరిగిన, జరుగుతున్న పరిణామాలపై శాసనసభలో అర్థవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై పాలసీ డాక్యుమెంట్‌ను సభ ముందు అందజేస్తామని చెప్పారు. స్పీకర్ అనుమతితో నీటి పారుదల రంగ నిపుణులు, న్యాయ శాఖ నిపుణులు, స్టేక్ హోల్డర్స్ అందరినీ ఆహ్వానించి ఒక మంచి సానుకూల వాతావరణంలో చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ శాశ్వత హక్కులను కాపాడుకోవడం కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు వాస్తవాలు చేరవేయడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. వరద జలాలను వినియోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ వాదనను ముఖ్యమంత్రి తోసిపుచ్చారు. ముందు నికర జలాల్లో వాటా తేలాలన్నారు. నికర జలాల్లో వాటా తేలిన తర్వాత మిగులు, వరద జలాల్లో ప్రొరేటా ప్రకారం ఇరు రాష్ట్రాలకు కేటాయింపులు జరగాలన్నారు "నీటి వాటాలో తెలంగాణ హక్కుల కోసం సంబంధిత సంస్థలు, కేంద్ర ప్రభుత్వం ముందు వాదనలు వినిపించడమే కాకుండా న్యాయస్థానాల్లో పోరాడుతున్నాం. ఈ విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి స్వయంగా సమన్వయం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే నీటి వాటాలో రాష్ట్ర హక్కులు దక్కేవి. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూడా నివశిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరానికి ఉమ్మడి కోటా కింద నీటి వాటా కోరి ఉంటే ఈరోజు పరిస్థితి కొంత భిన్నంగా ఉండేది. తెలంగాణ నీటిని రాయలసీమకు తరలించడం వల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల పరిధిలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పనికిరాకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ రకంగా తక్కువ ధరకు లభించే విద్యుత్ విషయంలోనూ అన్యాయం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన కల్వకుర్తికి నీటి కేటాయింపులను పూర్తి చేయలేదు. బీమా, నెట్టెంపాడు, నల్గొండకు గ్రావిటీతో తీసుకెళ్లే ఎస్ఎల్ బీసీ పూర్తి చేయలేదు. ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయని కారణంగా తెలంగాణకు అన్యాయం జరిగింది ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి నదిపై 2007-08 లో ప్రాణిహిత చేవెళ్ల (డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి) ప్రాజెక్టు తుమ్మడిహెట్టి నుంచి ప్రాంతాన్ని, అంచనాలను, పేరును మార్చడమే కాకుండా బేసిన్ల సాకుతో రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని ఆయకట్టును తొలగించడం వల్ల నష్టం జరిగింది ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం 54 లక్షల ఎకరాలకు నీరిస్తే, ఎకరాకు 93 వేల రూపాయలు ఖర్చయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం 15 లక్షల ఎకరాలకు నీరు ఇస్తే, ఎకరాకు 11.47 లక్షల రూపాయలు ఖర్చు చేసింది. ఇలా ప్రతి విషయంలోనూ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది నీటి వాటాలకు సంబంధించిన అంశాలపై జరిగిన, జరుగుతున్న పరిణామాలపై సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వాస్తవాల ప్రాతిపదికన ఒక నివేదికను అందించారని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి కు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు

## పెండింగ్ కేసులను పరిష్కరించడానికి సహకరించండి -జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 10**



మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో రెవిన్యూ, పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలనే ప్రధాన ఏజెండాగా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ..సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధానన్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ.. క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలంటే జైల్లో ఉన్న ఖైదీలను కోర్టులో సకాలంలో హాజరు పరచాలని, పెండింగ్ వారెంట్లు త్వరగా క్లియర్ చేయాలని, సాక్షులను సరైన సమయంలో హాజరు పరచాలని, విచారణ అధికారులు తమ తమ విచారణలను త్వరగా ముగించి కోర్టుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతిమురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరవపల్లి కృష్ణ తేజ్, తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి దీరజ్ కుమార్, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, సిఐలు, ఎస్ఐ లు, ఎక్సైజ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న ఆడ్మిషన్లు

మాచర్ల :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఎంఇఒ ఎ.సురేష్ చెప్పారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు తగ్గుతున్నాయన్నారు. గడిచిన విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో జడ్‌పి బాలికల హైస్కూల్‌లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫలితాలు సాధించటం, తన పరిధిలోని 26 మోడల్ స్కూల్స్‌లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండటంతో తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకం పెరిగిందని, విద్యార్థుల చేరికా అంతే పెరిగిందని చెప్పారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక ఎన్నికలు పొంగులేటి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. 'ఇప్పటి వరకు క్యాబినెట్ ఆమోదించిన అంశాల అమలుపై సమీక్ష చేశాం. దేశానికే ఆదర్శంగా కులగణన చేశాం. బీసీలకు రాజకీయంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని గతంలో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించాం. త్వరలోనే ఆర్డినెన్స్ ద్వారా చట్టాన్ని సవరిస్తాం' అని తెలిపారు.

## యూనివర్సిటీలో తెలంగాణ విద్యార్థులకే 50% సీట్లు: పొంగులేటి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

తెలంగాణ : రాష్ట్రంలో రెండు విద్యాసంస్థలను యూనివర్సిటీలుగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. అమిటీ, సెంటినరీ రీహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్‌లను యూనివర్సిటీలుగా మార్చేందుకు అనుమతి ఇచ్చామని తెలిపారు. యూనివర్సిటీలో తెలంగాణ విద్యార్థులకే 50 శాతం సీట్లు కేటాయిస్తామన్నారు. గోవుల సంరక్షణ కోసం గోశాల పాలసీని తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## తల్లిని రైతు వేదికలో వదిలేసిన నలుగురు కొడుకులు



**మహబూబాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

గూడూరు మండలంలోని భూపతి పేట గ్రామంలో కన్న తల్లిని కాదన్న కొడుకుల ఘటన గురువారం చోటుచేసుకుంది. తల్లిని సాదలేము అంటూ రైతు వేదికలో నలుగురు కొడుకులు వదిలి పెట్టారు. నలుగురు కొడుకులకు భారంగా మారిన కన్నతల్లి రైతువేదికలో తల దాచుకుంటుంది. తేలిక పాటి చద్దరితో చలికి తట్టుకోలేక వణుకుతున్న ఆమె పరిస్థితిని చూసి స్థానికులు కొడుకులు చేసిన పని పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

## సిరిసిల్లలో నిరుద్యోగి ఆత్మహత్య

### ఉద్యోగం రావడంలేదని మనస్తాపంతో ఆత్మహత్య




**సిరిసిల్ల జిల్లానివాస్ న్యూస్ జూలై 10**

గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో ఘటన గ్రామానికి చెందిన లోకం శ్రీకాంత్(25) ఉన్నత చదువులు చదువుకొని.. ఉద్యోగం కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో నిరాశతో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

## దొంగదెబ్బ

సత్తెనపల్లి రూరల్ : వ్యవసాయ అవసరాల కోసం బ్యాంకులో బంగారాన్ని తనఖా పెట్టి మోసపోయిన రైతుల పక్షాన పోరాడుతున్న సిపిఎం క్రోసూరు మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావుపై టిడిపి మండల అధ్యక్షులు మొగిలి జాన్, అతని సోదరుడు సమీర్ మరికొందరు కలిసి దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధితులు పోలీసులను ఆశ్రయించగా ఎస్ఐ బి.రవిబాబు సైతం దౌర్జన్యానికి దిగారు. దీంతో సిపిఎం శ్రేణులు మండల కేంద్రమైన క్రోసూరులో రాస్తారోకో చేపట్టాయి.

# గురు పూర్ణిమవిసిటత




**హైదరా బాద్ నివాస్ న్యూస్ జూలై 10**

మానవ జీవిత చరితార్థానికి, భగవదర్శనానికి బాటలు వేసేవారు గురువులు. అందుకే గురువుని త్రిమూర్తి స్వరూపంగా భావిస్తాం. గురుపూర్ణిమ, ఆషాడ పూర్ణిమ, వ్యాసపూర్ణిమ.. ఇలా ఏ పేరుతో పిలుచుకున్నా ఈ రోజు ఎంతోపవిత్రమైనది. ఈ రోజు అష్టాదశ పురాణాలను మనకు అందించిన వ్యాసభగవానుని జన్మదినం కారణంగా గురుస్థానంలో ఆ వ్యాసభగవానుని స్మరించుకునే పర్వదినం. గురువులకు గురువుగా ఖ్యాతి గడించిన మహనీయుడు వ్యాసమహర్షి. అందువలన లోకంలో అందరూ శ్రీ వ్యాసమహర్షిని పూజించి, గౌరవించాలి. ఆషాఢ పూర్ణిమను గురు పూజతో ఉత్సవం చేయటం మన భారతీయ సంస్కృతిలో భాగమైంది. మానవ చరిత్రలోనే అపూర్వమైన ఆధ్యాత్మిక పర్వదినంగా నిలచింది వ్యాస జన్మతిథి. ముందుగా ఈ తిథికి సంబంధించిన ఒక చక్కని కథను తెలుసుకుందాం. ఒక శిష్యుడు తన గురువుగారిని వెదుకుతూ చివరికి ఆయనను కలుసుకుంటాడు. కొంత కాలం తరువాత శిష్యుడు సెలవు తీసుకుంటూ తిరిగి ఎప్పుడు దర్శనమిస్తారు అని గురువుగారిని అడుగుతాడు. అప్పుడు గురువుగారు "శిష్యా! నీవు నన్ను దర్శించాలని కుతూహలంగా ఉన్నావు గనుక విను. ఎవరైతే పురాణగాథలను, వేద గాథలను వ్యాఖ్యానం చేస్తూ వాటి రహస్యాలను ఉపదేశిస్తుంటారో వారే నా నిజ స్వరూపం అని తెలుసుకుని, వారిని సాక్షాత్తు వ్యాస మూర్తిగా భావించి పూజింపవలసినది.నేను ఎల్లప్పుడూ ఇటువంటి పౌరాణికులందరిలోనూ ఉంటాను" అని అంటారు. అందువల్ల పౌరాణికులు, కథకులు, బోధకులు అందరూ గురువులే. పురాణాలలో నిగూఢంగా ఉన్న విషయాలను తెలుసుకోవాలంటే వ్యాస మహర్షి అనుగ్రహం అవసరం. అందుచేత మనం వ్యాస పూర్ణిమ నాడు పౌరాణికులను, మన గురువులను పూజించి తగిన విధంగా సత్కరించాలి. హిందూమతంలో భగవంతుని తెలుసుకోవటానికి ముఖ్యమైన ఆలంబనగా గురువును భావిస్తారు. తమ జీవితాలకు సరైన మార్గ నిర్దేశనం చేయటానికి కావలసిన సాధన సంపత్తి గురువు ద్వారా లభిస్తుందని అందరి విశ్వాసం. గురువులుగా ప్రసిద్ధిగాంచిన ఆదిశంకరులు, దత్తాత్రేయుడు, శ్రీషిరిడీ సాయినాథుడు మొదలైనవారిని ఈరోజు కొలుస్తారు. ఈ గురుపూర్ణిమ ఉత్సవాన్ని శ్రీ ఆదిశంకరులే ప్రారంభించారని కూడా చెబుతారు. ఙ్ఞనమనే చీకటిని తొలగించ్ఞి నమనే జ్యోతిని వెలిగించేవారు గురువు. మనం జన్మించిన తరువాత మన కన్నతల్లిదండ్రులు ప్రథమ గురువులు కాగా, మిగిలిన జీవితం మొత్తం మార్గనిర్దేశనం చేసేవారు గురువు. సమస్త ప్రకృతిలో నిండి నిబిడీకృతుడై జానాన్ని, ప్రేమను పంచటానికి గురువులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఆ మహత్తర ఙ్ఞానాన్ని అందుకోవటానికి శిష్యులకు చిత్తశుద్ధి అవసరం. మనిషిలో గుప్తంగా దాగివున్న ఙ్ఞానాన్ని, విశేష శక్తియుక్తులను వెలికితీసి మార్గనిర్దేశనం కలిగించేవారు గురువు. మనమందరం గురువుకు తగిన గౌరవమర్యాదలు కలిగిస్తూ, వారి అడుగుజాడలలో పయనిద్దాం. విశ్వమానవ శాంతికి బంగారు బాటలు వేద్దాం.

## ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రభాకర్ రావు అరెస్ట్‌పై స్టే ఎత్తివేయాలని సుప్రీంకోర్టుకు సిట్

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం**
**ఢిల్లీకి చేరుకున్న సిట్ ప్రత్యేక బృందం**
**ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపు రద్దుకు పిటిషన్**
**విచారణకు ఆయన సహకరించడం లేదని ఆరోపణ**
**కస్టోడియల్ విచారణకు అనుమతి కోరనున్న అధికారులు**




**హైదరా బాద్ నివాస్ న్యూస్ జూలై 10**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విషయంలో సిట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయనకు సుప్రీంకోర్టు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ బాట పట్టారు. ఈ కేసు విచారణలో భాగంగా వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరితో కూడిన సిట్ బృందం ఢిల్లీకి చేరుకుంది. ప్రభాకర్ రావు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని, ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారిస్తేనే కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సిట్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన అరెస్ట్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని కోరుతూ గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదుసార్లుగా దాదాపు 40 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. అయితే, ప్రతిసారీ ఆయన పొంతనలేని సమాధానాలు ఇస్తూ దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. పై అధికారుల ఆదేశాల ప్రకారమే తాను నడుచుకున్నానని ఆయన చెబుతుండగా, ఆయన ఆదేశాలతోనే తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని ఇప్పటికే అరెస్టయిన ఇతర నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. ఈ వైరుధ్యాల నేపథ్యంలో, ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయరాదన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను రద్దు చేయించడం ద్వారా, కస్టోడియల్ విచారణకు మార్గం సుగమం చేసుకోవాలని సిట్ అధికారులు యోచిస్తున్నారు.

# "గురువు అంటే ఇలానే ఉండాలి"

## ( శ్రీ గౌరిశెట్టి శంకర్ లింగం గారికి విద్యార్థి చుంచు కుమార్ హృదయార్పిత వందనం )

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 10:**

గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః
ఈ శ్లోకానికి నేటి కాలంలో సాక్షాత్కారంగా నిలుస్తున్న నేటి గురువు.
శ్రీ గౌరిశెట్టి శంకర్ లింగం .
వారు విద్యని పాఠ్యాంశంగా కాక, జీవనాశయంగా నేర్పించిన గురువు.
జ్ఞానానికే కాదు... జ్ఞాపకాలకూ మూలస్థంభంగా నిలిచిన వ్యక్తి.
విద్యార్థి చుంచు కుమార్ ఓ మాట చెబుతాడు:

"విజయానికి మార్గం తెలియని వేళ, తన అనుభవం ద్వారా దారి చూపినవాడు నా గురువు. నా కలలు కష్టాల్లా మారినప్పుడు, వాటిని ఆశయాలుగా మలచినవాడు కూడా నా గురువు." "గురువు అంటే పాఠశాలలో పాఠాలు చెప్పేవాడు కాదు. జీవిత పాఠశాలలో జ్ఞానాన్ని పంచేవాడు. దిక్సూచి లేని సముద్రంలో దిశ చూపే దీపస్తంభం."

వేమన పద్యభావంతో...!
"తనతోడే నడిపెను తను బోధించె గమ్యం
బిడ్డను కన్న తల్లిలా... బతుకు చూపె సమరం
గురువు గౌరీ శంకరుడు గౌరవానికి ప్రతిరూపం
శిష్యునికే శిఖరమవు శ్రీమంతుడవగు జ్ఞానం"
శంకర్ లింగం విద్యను సేవగా చేసి, విద్యార్థి లోకానికి
ఆశయ పురుషుడిగా నిలిచారు.
ప్రతి అర్ధరాత్రి కాలంలో కూడా విద్యార్థి ప్రశ్నకు సమాధానమిచ్చే వారు.
పిల్లలు కలలు కనగానే, ఆయన కలలకే పునాది వెయ్యగలిగిన గమ్యబోధకులు.
ఒక లక్ష్యాన్ని చూపించి, దానికి దారి వేసిన నైజాం.
లక్ష్యానికి చేరువయ్యే మార్గం ం గురుజ్ఞానం
ఇలాంటి గురువులే సమాజానికి దీపాలు.
నేటి విద్యార్థులు మార్గం మర్చిపోతున్న ఈ సమయాలలో
శంకర్ లింగం లాంటి గురువులు తమ మార్గదర్శకత్వంతో
వేల మందిని విజేతలుగా తీర్చిదిద్దుతున్నారు.
చుంచు కుమార్ మాటల్లో.. !
"ఇలాంటి గురువును కలవగలిగాను అంటే అది నా జన్మల భాగ్యం.
నన్ను నడిపిన బాట ఇది. నన్ను తీర్చిన శిల్పి ఆయనే."



ఈ వార్త విద్యార్థులకు ఒక ఆదర్శం, సమాజానికి ఒక సందేశం.
"గురువు ఉండగానే శిష్యుని జీవితానికి గమ్యం ఉంటుంది"
ఇది కేవలం కవిత్వం కాదు, ఓ కాలాన్ని కదిలించే జ్ఞానగాథ
ఇది కేవలం వర్ణన కాదు, ఓ గురువును తలచే హృదయ ఘోష
ఇది కేవలం అభినందన కాదు, ఓ శిష్యుని జీవిత ఋణాన్ని చాటే పదకవిత

## తల్లిదండ్రులే తొలిగురువులు

తెనాలి : విద్యార్థులకు తొలి గురువులు తల్లిదండ్రులేనని, వారి భవిష్యత్తుకు పునాది వేసేది వారేనని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం సందర్భంగా స్థానిక కొత్తపేటలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గతేడాది ఇదే సమావేశానికి పార్వతీపురంలో హాజరయ్యానని, గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయి సౌకర్యాలు లేని పరిస్థితుల్లో పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు పడే తపన దగ్గరగా చూశానని అన్నారు. మన ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందిన నేపథ్యంలో పాఠశాలలు, ఉపాధ్యాయులకు కొరత లేదని, ఆ కారణంగానే గిరిజన ప్రాంతంలో ఉన్న శ్రద్ధ ఇక్కడ కనిపించలేదని అన్నారు. విద్య, వైద్యం రెండింటికీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఈ ఏడాది విద్యార్థులకు రూ.36 వేలకోట్లు ఖర్చు చేసిందని, దీనిని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తుందని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని అన్నారు. ప్రత్యేకించి తెనాలి ప్రాంతంలో మూడు నెలలలో గంజాయి డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రియుడి మోజులో పడి తల్లితో కలిసి కన్నతండ్రిని హత్య చేసిన కూతురు

**వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దారుణం**
**కల్లు లో నిద్రమాత్రలిచ్చి, దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య**
**క్యాబ్‌లో తరలించి ఎదులాబాద్ చెరువులో పడేసిన వైనం**
**సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు**
**ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

వివాహేతర బంధానికి అడ్డు వస్తున్నాడనే కోపంతో తల్లితో కలిసి తండ్రినే హతమార్చిందో కూతురు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్‌కేసర్‌లో జరిగిందీ ఘటన. హత్య అనంతరం ఏమీ తెలియనట్టు సినిమాకు వెళ్లి, అర్ధరాత్రి శవాన్ని చెరువులో పడేసి తమ నేరాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు.

పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 7న ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ చెరువులో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. మృతదేహంపై గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడిని హైదరాబాద్ కవాడిగూడకు చెందిన వడ్లూరి లింగం (45)గా గుర్తించారు. విచారణలో భాగంగా పోలీసులు లింగం భార్య శారద (40), కుమార్తె మనీషా (25)ను ప్రశ్నించారు. కల్లు తాగే అలవాటున్న లింగం అందరితో గొడవపడి ఈ నెల 6న ఇంటి నుంచి వెళ్లిపోయాడని వారు తెలిపారు. వారి మాటలపై అనుమానం వచ్చిన పోలీసులు, చెరువు సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించగా అసలు నిజం బయటపడింది. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మృతుడి కుమార్తె మనీషాకు వివాహమైనప్పటికీ, భర్త స్నేహితుడైన మహ్మద్ జావీద్ (24)తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తెలియడంతో భర్త ఆమెను వదిలేశాడు. దీంతో మనీషా తన ప్రియుడితో కలిసి మౌలాలీలో నివసిస్తోంది. ఈ బంధాన్ని తండ్రి లింగం తీవ్రంగా వ్యతిరేకించాడు. మరోవైపు, భర్త తనను కూడా అనుమానించి వేధిస్తున్నట్టు శారద కుమార్తెతో చెప్పుకుని బాధపడింది. దీంతో తండ్రిని అడ్డు తొలగించుకోవాలని మనీషా నిర్ణయించుకుంది.

పథకం ప్రకారం ఈ నెల 5న నిద్రమాత్రలను తల్లికి ఇవ్వగా, ఆమె వాటిని కల్లులో కలిపి లింగంకు ఇచ్చింది. అతను గాఢ నిద్రలోకి జారుకున్నాక, ప్రియుడితో కలిసి దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. హత్య అనంతరం నిందితులు ముగ్గురూ కలిసి సెకండ్ షో సినిమాకు వెళ్లారు. అనంతరం ఓ క్యాబ్ బుక్ చేసి, లింగం మృతదేహాన్ని కారులో ఎక్కించారు. డ్రైవర్‌కు అనుమానం రాగా, అతను ఎక్కువగా కల్లు తాగి మత్తులో ఉన్నాడని నమ్మించారు. ఎదులాబాద్ చెరువు వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్లి నీటిలో పడేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నేరాన్ని నిర్ధారించిన పోలీసులు.. శారద, మనీషా, జావీద్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఉత్తర భారతదేశంలో పలు చోట్ల భూప్రకంపనలు

**ఢిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 10**

ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో భూమి కంపించింది. భూకంపం తీవ్రత రెక్టార్ స్కేల్‌పై 4.1గా నమోదు అయింది. భూమి ఒక్కసారిగా కంపించటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. దేశ రాజధాని ఢిల్లీలో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. గురువారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో భూమి కంపించింది. భూకంపం తీవ్రత రెక్టార్ స్కేల్‌పై 4.1గా నమోదు అయింది. భూమి ఒక్కసారిగా కంపించటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. ఢిల్లీతో పాటు ఉత్తర భారత దేశంలోని పలు రాష్ట్రాల్లో స్వల్పంగా భూమి కంపించింది.

ఎన్‌సీఆర్‌లో భారీ వర్షం..

భూకంపం రావటానికి కొన్ని గంటల ముందు ఎన్‌సీఆర్‌లో భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. పలు రోడ్లు నదులను తలపించాయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. రోడ్డుపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ఇక, మెట్రో స్టేషన్లు, పిల్లర్ల మీద నుంచి నీరు జలపాతంలాగా కిందకు పడింది. కొన్ని చోట్ల రోడ్డుపై నిలిపిన వాహనాలు నీటిలో టైర్ల వరకు




మునిగిపోయాయి. ఓ రోడ్డుపై మోకాలి వరకు నీళ్లు రావటంతో బైకర్లు చాలా ఇబ్బందిపడ్డారు.

మొదటి పేజీ తరువాయి

# స్థానిక ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు

అయితే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడంపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. రాజీవ్‌యువ వికాసం పథకంపైనా చర్చ జరిగే అవకాశముంది. దీని కింద నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించినా లబ్ధిదారులను ఖరారు చేయలేదు. వైద్య కళాశాలలకు మౌలిక సదుపాయాల కల్పన అంశం కూడా చర్చకు రానుంది.

300 తీర్మానాల్లో ఎన్ని అమలయ్యాయి

గత క్యాబినెట్ సమావేశాల్లో చర్చకు వచ్చి న అంశాలను కూడా గురువారం జరగనున్న సమావేశంలో చర్చించనున్నారు. తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరును సమీక్షించనున్నారు. ఈ మేరకు క్యాబినెట్ సమావేశాల్లో తీసుకుంటున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు సమీక్ష చేసి వాటి అమలును పర్యవేక్షించాల ని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఇప్పటి వరకు మంత్రి మండలి తీసుకున్న సుమారు 300లకుపైగా నిర్ణయాలను ఆయా శాఖల వారీగా ఎంత మేర అమలు చేశారనే దానిపై బుధవారం ప్రభుత్వం నివేదిక తెప్పించుకున్నట్లు తెలిసింది. సచివాలయం,

మంత్రివర్గస్థాయిలో నిర్ణయాలు, ఆదేశాలు 90శాతంపైగా అమలైనా జిల్లా స్థాయి లో అమలు ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ వివరాలపై నేటి క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేకం గా చర్చించే అవకాశమున్నట్లు సమాచారం.

# వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని తండ్రిని చంపేసి.. ప్రియుడితో సెకండ్ షో సినిమాకు వెళ్లిన కూతురు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10**

ప్రియుడు, తల్లితో కలిసి కన్న తండ్రిని చంపిన కూతురు హైదరాబాద్ - కవాడిగూడ ముగ్గుల బస్తీకి చెందిన వడ్లూరి లింగం(45) అనే వ్యక్తి ఒక అపార్టుమెంటులో వాచ్మెన్ గా పనిచేస్తుండగా, జీహెచ్ఎంసీలో స్వీపర్ గా పనిచేస్తున్న అతని భార్య శారద(40) వారి కూతురు మనీషా(25)కి వివాహం జరగగా, జావీద్(24) అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని ఆమెను వదిలేసిన భర్త దీంతో మౌలాలిలోని అద్దె ఇంట్లో ప్రియుడితో కలిసి ఉంటున్న మనీషా కూతురు వేరే వాళ్లతో కలిసి ఉండడం నచ్చక తరచూ మనీషాతో గొడవ పడుతున్న తండ్రిపై కోపం పెంచుకున్న మనీషా తన భర్త తనను కూడా అనుమానిస్తూ వేధిస్తున్నాడని కూతురుకి తెలిపిన మనీషా తల్లి శారద దీంతో ఎలాగైనా తండ్రి అడ్డును తొలిగించుకోవాలని, అతన్ని హత్య చేయాలని నిర్ణయించుకున్న మనీషా ఈ నెల 5వ తేదీన మనీషా ఇచ్చిన నిద్ర మాత్రలు కల్లులో కలిపి భర్తకు ఇచ్చిన శారద అపస్మారక స్థితిలోకి వెళ్లిన తరువాత లింగం మొహంపై దిండు పెట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపేసిన కూతురు మనీషా, ఆమె ప్రియుడు జావీద్, తల్లి శారద హత్య అనంతరం ప్రియుడితో కలిసి సెకండ్ షో సినిమాకు వెళ్లి సినిమా పూర్తయ్యాక తండ్రి శవాన్ని ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామ చెరువులో పడేసిన మనీషా 7వ తేదీన చెరువులో మృతదేహం ఉందని సమాచారం అందుకొని, ఘటనా స్థలానికి వెళ్లి




మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు మృతదేహం లింగం అనే వ్యక్తిది అని గుర్తించి, కుటుంబసభ్యులను విచారించగా, వారి సమాధానాల పట్ల అనుమానంతో సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులుసీసీ కెమెరాల ఆధారంగా కూతురే హత్య చేసిందని నిర్ధారించి, ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులువివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే తండ్రిని చంపినట్టు విచారణలో అంగీకరించిన మనీషా

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు -బి ఆర్ ఎస్ రాష్ట నాయకులు వనమా రాఘవ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లానివాస్ న్యూస్ జూలై 10 బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తల్లి నిన్న మరణించినారు అనే విషయం తెలిసి వారి స్వగృహమైన కరకగూడెం గ్రామానికి వెళ్లి శ్రీ రేగా కాంతారావు గారి తల్లి గారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసిన కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి శ్రీ వనమా వెంకటేశ్వరరావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ఈ యొక్క కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిష్ నాయుడు, తెలంగాణ సురేష్, భూక్యా వీరన్న, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నా భూమి సమస్యపై నా పర్మిషన్ లేకుండా తాటి నగర్ గ్రామపంచాయతీలో గ్రామస్తులు కొంతమందిఒక వైపే




**ఆశిపాబాదు జిల్లా నివాస్ న్యూస్ జూలై 10**

సపోర్ట్ చేసేవాళ్లు ఏ.విధంగా లెటర్లు రాసుకుంటారు మా.భూమి సమస్యపై పంచాత్ చేసుడు అంటే వన్ సైడ్ సపోర్ట్ చేసి మాట్లాడటం కాదు ఈ విషయాన్ని కౌటాల మండలంలోని రెవెన్యూ అధికారులు మి.దృష్టిలో ఉంచుకోవాలి మీరు ఎవరికీ ఏ అవకాశం తాటి నగర్ గ్రామస్తులకు ఇచ్చినారొ అది మీకు తెలుసు ఆ విషయం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తాటి నగర్ గ్రామంలో నా భూమి విషయంలో కొట్రంగి శంకర్ కు కొట్రంగి జోగా కు భూకబ్జాదారులకు అండగా నిలుస్తున్న తాటి నగర్ గ్రామస్తులు కొంతమంది వన్ సైడ్ సపోర్ట్ చేసి మాట్లాడుతున్నారు త్వరలో వారి పేర్లు 400 గ్రూపులలో ఉంటాయి కొన్ని రోజుల కిందట కగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఆర్టిఐ దరఖాస్తు మీద మా భూమి సమస్యపై అప్పీల్ పెట్టుకోవడం జరిగింది కౌటాల మండలంలోని డిప్యూటీ తాసిల్దార్ ని ఒక వారంలో రిపోర్టు పంపాలని చెప్పిన కగజ్ నగర్ సబ్ కలెక్టర్ మేడం మా గ్రామంలో మొన్న మాభూమి సమస్యపై ఇంక వరికి వచ్చున కౌటాల మండలంలోని రెవెన్యూ అధికారులు మరి కాగజ్నగర్ సబ్ కలెక్టర్ మేడం కి ఏం రిపోర్ట్ పంపిస్తారో వేచి చూద్దాం దాన్ని ఆర్టిఐ ద్వారా బయటికి తీస్తాను తప్పుడు నివేదిక పంపిస్తే మీకే ముప్పు దుర్గం శరత్ చంద్ర

# జనగామ: అనుమానాస్పద స్థితిలో తల్లీ కొడుకుల మృతి కలకలం



**జనగామజిల్లా నివాస్ న్యూస్ జూలై 10**

జనగామలో అనుమానాస్పద స్థితిలో తల్లీకొడుకుల మృతి కలకలం రేపింది. స్థానికుల వివరాలప్రకారం,కాంగ్రెస్ సీనియర్ నేత రామ్ దయాకర్ రెడ్డి తల్లి గిర్నిగడ్డలోని తమ ఇంట్లో కొడుకుతో కలిసి అనుమానాస్పదంగా మృతిచెందారు. విషయాన్ని గుర్తించినస్థానికులుపోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# దశ దిశా కర్మలకు ఆర్థిక సాయం చేసిన శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిస నాగరమేష్



**మంగ పేట మండలం నివాస్ న్యూస్ జూలై 10**

బాధిత కుంటుంబం దగ్గరకు వెళ్లి సహాయం అందచేసిన ట్రస్ట్ సభ్యులు మంగపేట మండలం రామచంద్రుని పేట పంచాయితీలో గల సంఘం పెల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లల మర్రి సత్యం ఇటీవల అనారోగ్యంతో మరణించాడు స్థానికులు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ నాగ రమేష్ గారికి బాధిత కుటుంబం గురించి తెలియజేయగా వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు తరపున దశ దిశ కర్మలకు ట్రస్టు సభ్యుల ద్వారా సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇందారపు రమేష్,కునారపు సాయి, జగదీష్, రమేష్, మంచర్ల సందీప్ నాగరాజు, సిద్దు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సంచలనం సృష్టించిన ట్యునీషియా కొత్త అధ్యక్షుడు

**హైదరా బాద్ నివాస్ న్యూస్ జూలై 10**



ట్యునీషియాకు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డాక్టర్ కైస్ సయీద్ వయసు అరవై ఒక్క సంవత్సరాలు. ఆయన రిటైర్డ్ లా ప్రొఫెసర్. ఆయన అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పాల్గొని 77 శాతం ఓట్లు సాధించి ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచారు. ఆయనకు ఏ రాజకీయ పార్టీ మద్దతు లేదు. రెండవ స్థానంలో నిలిచిన బిలియనీర్ నబిల్ అల్-కార్వి ఎన్నికల ప్రచారంలో బిలియన్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఓడిపోయారు. డాక్టర్ కైస్ సయీద్ కొన్ని వేల రూపాయలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి గెలిచారు. యువత ఆయన ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు మరియు ఇరవై ఐదు మంది అధ్యక్ష అభ్యర్థులలో ఆయనను విజయవంతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు.

ఎన్నికలకు ముందు, ఒక టీవీ ఇంటర్వ్యూ జరగగా, అందులో ఆయన సమాధానాలు...

ప్రశ్న. ఇజ్రాయెల్‌తో సంబంధాలను పునరుద్ధరించడం గురించి మీరు ఏమనుకుంటున్నారు?

సమాధానం. సంబంధాల పునరుద్ధరణ అనే పదం తప్పు. దీనికి సరైన పదం ద్రోహం. దానితో సంబంధాలు కొనసాగించే ఎవరైనా దేశద్రోహి అవుతారు.

ప్రశ్న... మన దేశమైన ట్యునీషియాలో, అల్-ఘురైబా అనే యూదుల ప్రార్థనా మందిరం ఉంది. చాలా మంది యూదులు దానిని సందర్శించడానికి ట్యునీషియాకు వస్తారు. వారి గురించి మీ విధానం ఏమిటి?

సమాధానం: మేము యూదుల హక్కులను పరిరక్షిస్తాము, కానీ ఇజ్రాయెల్ పౌరులకు ఎటువంటి రాయితీలు ఉండవు.

ప్రశ్న: కాబట్టి వారు ఇజ్రాయెల్ పాస్‌పోర్ట్‌పై ట్యునీషియాకు రాలేరు?

సమాధానం: ఖచ్చితంగా కాదు. ఇజ్రాయెల్ పాస్‌పోర్ట్‌తో ఎవరూ ట్యునీషియాలోకి ప్రవేశించలేరు.

ప్రశ్న: ఆశ్చర్యకరంగా... కాబట్టి ఏ ఇజ్రాయెలీయుడు ట్యునీషియాకు రాలేడు?సమాధానం: ఖచ్చితంగా కాదు. ముస్లింలను వారి మాతృభూమి నుండి బహిష్కరించిన దేశాన్ని నా దేశంలోకి ప్రవేశించడానికి నేను అనుమతించను.

ప్రశ్న: ఇంకా ఐదు సెకన్లు మిగిలి ఉన్నాయి. మీకు ప్రత్యేకంగా చెప్పడానికి ఏదైనా ఉందా?సమాధానం: ఇజ్రాయెల్‌తో సంబంధాలు రాజద్రోహం అని నేను చెబుతాను.

ఈ సమయంలో, మొత్తం అరబ్ ప్రపంచం ఇజ్రాయెల్‌తో సంబంధాలను ఏర్పరచుకోవడానికి పోటీలో ఉందని మరియు ఈ స్థానం తీసుకోవడం అసాధారణం కాదని గుర్తుంచుకోండి.

ఎన్నికల రెండవ రౌండ్‌లో, అతని ప్రధాన ప్రత్యర్థి నబిల్ అల్-ఖర్వి అవినీతి ఆరోపణలపై అరెస్టు చేయబడ్డాడు, కాబట్టి ఖైస్ సయీద్ కూడా తన ఎన్నికల ప్రచారాన్ని ఆపివేసి, నా ప్రత్యర్థి ప్రచారాన్ని నిర్వహించలేకపోతే, నేను కూడా దానిని నిర్వహించకూడదని చెప్పాడు.

అప్పుడు, ఓటుకు కొన్ని రోజుల ముందు, నబిల్ విడుదలయ్యాడు మరియు ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడి భార్య న్యాయమూర్తి. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అధ్యక్షుడు తన భార్యకు ఐదు సంవత్సరాల జీతం లేని సెలవు ఇచ్చారు, తద్వారా అతని నిర్ణయాలు పక్షపాతం యొక్క ముద్ర వేయవు.

గతంలో ట్యునీషియాలో వింత అధ్యక్షులు ఉన్నారు. మాజీ అధ్యక్షుడు హబీబ్ అబూ రకీబా వేసవి ఉపవాసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

పురుషులు మరియు మహిళల వాటాను సమానంగా చేయడానికి మరొక అధ్యక్షుడు ఖురాన్ వారసత్వ చట్టాన్ని సవరించాడు.

మరొక అధ్యక్షుడు గడ్డాలు మరియు హిజాబ్‌లకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాడు.

ఇప్పుడు ప్రస్తుత అధ్యక్షుడు ఖురాన్ ఆదేశాలు అంతిమమైనవి మరియు శాశ్వతమైనవని మరియు వాటిలో ఎటువంటి మార్పు చేయలేమని ప్రకటించారు.

ఈ రకమైన పాలకుడు అరబ్ ప్రపంచంలో ఒక నిధి. అధ్యక్షుడికి సొంత రాజకీయ పార్టీ లేదు, కానీ పెద్ద ఇస్లామిక్ పార్టీ అయిన ఎన్నాహ్దా ఉద్యమం అతనికి మద్దతు ప్రకటించింది. ఈ పార్టీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకుంది మరియు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాము.

# నిర్దిష్ట సమయానికి ప్రాజెక్టులు పూర్తి

అమరావతి:**నివాస్ న్యూస్ ప్రతినిధి** ట్రాన్స్‌కో ప్రాజెక్టులను నిర్దిష్ట సమయానికి పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ట్రాన్స్‌కో సిఎండి కె విజయానంద్ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌కో ప్రాజెక్టుల పురోగతిపై సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. సుమారు రూ.12వేల కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ నెట్ వర్క్ ప్రాజెక్టులను రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో చేపటినట్లు తెలిపారు. వీటిల్లో 7 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, 62 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, 5 ప్రాజెక్టులు చేపట్టేందుకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. మరో రూ.3614 కోట్లు విలువ చేసే 31 పనులకు టెండర్లు ఆహ్వానించినట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక కారిడార్లు, పట్టణ కస్టర్ల వంటి ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో ప్రాజెక్టులపై రోజువారీ స్థాయిలో సమీక్షించాలని, వారానికోసారి పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.



# పోలీస్ స్టేషన్‌కు చేరిన కోడి పంచాయితీ

నల్గొండ జిల్లా నివాస్ వాస్ న్యూస్ జులై 10 కోడిని కొట్టాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన గంగమ్మ నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని గొల్లగూడెంలో తన గడ్డివాములో గింజలు తింటుందని, కర్రతో కొట్టి కోడి కాళ్లు విరగగొట్టిన రాకేష్ అనే వ్యక్తి దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన గంగమ్మ పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేయగా, రాకేష్‌కు శిక్ష పడాల్సిందేనంటూ పట్టుబట్టిన గంగమ్మబి



## కల్తీ కల్లు ఘటన44కి చేరిన బాధితులు మంత్రి రాజనర్సింహ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10

తెలంగాణ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. గురువారం నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కల్తీ కల్లు బాధితులను మంత్రి పరామర్శించారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు.

## 25 ఏళ్ల టెన్నిస్ ప్లేయర్‌ను గన్‌తో కాల్చి చంపిన తండ్రి




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 10

హర్యానా రాష్ట్రం గుర్‌గావ్‌కు చెందిన రాధిక యాదవ్(25) అనే యువతిని, సెక్టార్ 57 లోని తమ ఇంట్లో గన్‌తో కాల్చి చంపిన తండ్రి.. 5 రౌండ్ల కాల్పులు జరపగా, మూడు బుల్లెట్లు తగిలి తీవ్రంగా గాయపడిన రాధిక యాదవ్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని నిర్ధారించిన వైద్యులు..ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్‌లో 113వ స్థానంలో ఉన్న రాధిక యాదవ్..సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే కోపంతోనే హత్య చేసినట్టు ఆరోపిస్తున్న రాధిక యాదవ్ స్నేహితులు. రాధిక తండ్రిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, హత్యకు గల పూర్తి కారణాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపిన గుర్‌గావ్ పోలీసులు..!!

## మామిడి రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకే ఇక్కడి వచ్చాను జగన్



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 10

జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మొహరించారు, రైతులను అడ్డుకున్నారు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి

## తీవ్ర సంక్షోభంలో ఉన్నత విద్యారంగం

న్యూఢిల్లీ : భారతదేశంలో ఉన్నత విద్యా రంగంలో తీవ్ర సంక్షోభం నెలకొందని ప్రముఖ విద్యావేత్త, మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు దీపక్ నాయర్ వ్యాఖ్యానించారు. ఈ సంక్షోభానికి నరేంద్ర మోడీ ప్రభుత్వానిదే బాధ్యత అని విమర్శించారు. 2014 నుండి విశ్వవిద్యాలయాల్లో రాజకీయ జోక్యం, ప్రభుత్వ ప్రమేయం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 నుండి ఈ పరిస్థితి మరింత ఉధృతమైందన్నారు. ''భారతదేశంలోని ఉన్నత విద్యా రంగంలో సంక్షోభం : కల్లోపరుస్తున్న వర్తమానం, ఆందోళన కలిగిస్తున్న భవిష్యత్'' అనే అంశంపై బుధవారం బి.జి.దేశ్‌ముఖ్ స్మారకోపన్యాసం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులకు తగిన అవకాశాలు వుండడం లేదని అన్నారు. వున్న విద్యా సంస్థలు కూడా ప్రమాణాలకు తగిన రీతిలో పనిచేయడం లేదన్నారు.

## పిల్లలు భవిష్యత్తు కోసం ప్రవర్తన తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్,,

**ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలు సాధించేలా తమ వంతు కృషి చెయ్యాలి**


**మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ,**




సింగరాయకొండ.నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రకాశం జిల్లా సింగరాయకొండ, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గురుకులం బాలికల పాఠశాల - జూనియర్ కాలేజీ నందు గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్, ముఖ్య అతిథిగా ఆయన, హాజరయ్యారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ విద్యార్థినిలకు గుడ్ - బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ పై మరియు మహిళలు బాగా కష్టపడి ఉన్నత స్థాయికి ఏవిధంగా ఎదిగారో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించారు. ఈ ఆత్మీయ సమావేశంలో జిల్లా ఎస్పీ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కొరకు దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, ఇతర విద్యార్థుల పట్ల, ఆడపిల్లల పట్ల, సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించాలన్నారు. ఆడపిల్లలు తమ తల్లిదండ్రులను తప్ప వేరే ఎవరిని నమ్మి మోసపోరాదని, సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలు, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన పెంచుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని ఏదైనా సమస్య వచ్చిన తల్లిదండ్రులకు చెప్పాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. మహిళలు చాలా శక్తివంతులని క్రమశిక్షణగా చదువుకోవాలని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలు పెంచుకొని శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించుటకు అవిశ్రాంతముగా కృషి చేయాలని విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలించారు. ఫోన్లో అనవసరమైన/తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మరి ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల మార్కుల కోసం వెంపర్లాడకుండా వారి క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు చెప్పారు. మైనర్లు వాహనాల డ్రైవింగ్ చేస్తూ చాల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారిని జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిలుపుదల చేసి, వారి బంగారు భవిష్యత్తు పాడవకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వారికి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించి, వాటిని అందుకోవడానికి ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని సూచించారు. మైనర్ బాలికలు/మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా మానవ మృగాళ్ల బారిన పడి బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి రక్షణ కొరకు ప్రకాశం జిల్లా పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నారని, ఆడపిల్లలపై అఘాయిత్యాలు పునరావృతం కాకుండా, పాఠశాలలు/ కళాశాలలో పోలీసు అధికారులు వెళ్లి గుడ్ టచ్ %ಿ% బ్యాడ్ టచ్ ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, చీటింగ్, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన, చెప్పారు. శిక్షించడం మాత్రమే లక్ష్యం కారాదని, మైనర్లలో నేర ప్రవృత్తిని తగ్గించడానికి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రకాశం జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆడపిల్లలు, మరియు స్త్రీలకు సంబంధించిన సమస్యల పట్ల ప్రకాశం జిల్లా పోలీసులు, అత్యంత తొందరగా, చురుకుగా స్పందించి వారిని రక్షించిన సందర్భాలను ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సోదాహరణంగా బాల బాలికలకు వివరించారు.

అంతే కాకుండా గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అమ్మకం ,రవాణా ,వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు మరియు స్థానిక పోలీస్ లకు తెలియజేయాలని ఆయన కోరారు,, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, టంగుటూరు ఎస్సై నాగమలేశ్వరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హిట్టొచ్చినా ఛాన్సుల్లేవ్.. హీరోయిన్‌ని టార్గెట్ చేసారా?



పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? పరిశ్రమలో మేల్ డామినేషన్ ని ప్రశ్నించే నటీమణులకు అవకాశాలు దాదాపు లేనట్టే. ఎదురు దాడికి దిగడం, నిలదీయడం వంటివి సమస్యలను సృష్టిస్తాయి. సృజనాత్మక పరిశ్రమలో చాలా లౌక్యం అవసరం. అలాంటి వారికి మాత్రమే మనుగడ ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా రచ్చ చేసే నటీమణులను ఇండస్ట్రీ టార్గెట్ చేస్తుంది. అలాంటి ఒక సమస్యను మలయాళ పరిశ్రమలో పార్వతి తిరువోతు ఎదుర్కొన్నారా? అంటే.. అవుననే తన నుంచి సమాధానం. పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తే... ఎంపికల విషయంలో సెలక్టివ్ గా ఉండటం ఒక కారణమైతే, కొందరు హీరోలతో తాను నటించనని చెప్పడం మరో కారణమని కూడా పార్వతి స్వయంగా తెలిపారు. అలాగే మలయాళ చిత్ర పరిశ్రమలో తాను ఎదుర్కొన్న ఇతర సవాళ్ల గురించి బహిరంగంగా చర్చించారు. విజయాలు అందుకున్నా.. పరిమితంగానే అవకాశాలొస్తున్నాయి. కొందరు నటులతో నేను నటించలేదు. దానివల్ల వాళ్లు అవకాశాలివ్వరు.. అని పార్వతి అన్నారు. తాను కూడా వారితో పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదు. తన కంటూ కొన్ని నిబంధనలు ఉన్నాయని అంగీకరించింది. కొందరిని కాదనుకునే కొనసాగాలనే తన నిర్ణయంలో స్థిరంగా ఉన్నానని తెలిపారు. కొన్ని ఎదురు దెబ్బలు, అవకాశాల్లేకపోవడం కూడా స్వావలంబన వైపు ఆలోచించేలా చేసాయని పార్వతి అన్నారు.ˇకుల్ అవకాశాలు కోల్పోవడం గురించి తాను ఇంతకుముందు కూడా మాట్లాడానని చెప్పిన పార్వతి.. అది ఇప్పటికీ ఒక కీలకమైన సమస్యగానే ఉందని అన్నారు. పరిశ్రమలో ఒకరిని సైలెంట్ చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి వారికి పని లేకుండా చేయడం అని తాను నమ్ముతోంది. అవకాశాలు లేకుండా ఎవరైనా నటీనటులు స్కిల్‌ని పెంచుకోలేరని పార్వతి అన్నారు. తమిళం, తెలుగు, హిందీ చిత్రాలలో నటించినా.. మలయాళంలో తనకు లభించిన అవకాశాలు తాను ఊహించిన దానికంటే చాలా తక్కువగా ఉన్నాయని పార్వతి వివరించింది. నేను కొందరితో నటించలేదు. వారు సహజంగానే అవకాశాలివ్వరు. కేవలం హీరోలే

## ప్రముఖ నటుడిని పెళ్లాడిన టాలీవుడ్ హీరోయిన్

ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో అడివి శేష్ సరసన నటించింది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్, నారా రోహిత్ లాంటి యువహీరోల చిత్రాల్లోను నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! జన్నే తు యా జానే నా, ధోబీ ఘాట్, బాఘి 2, దమ్ మారో దమ్ వంటి చిత్రాలలో తన పాత్రలతో యువతరంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రతీక్ బబ్బర్ బాలీవుడ్‌లో అత్యంత పాపులర్ నటులలో ఒకరు. అతడు ప్రియా బెనర్జీతో చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్నాడు. ప్రేమికులరోజున (14 ఫిబ్రవరి 2025న) నటి ప్రియా బెనర్జీని వివాహం చేసుకున్నాడు. ఈ జంట తమ వివాహాన్ని ధృవీకరిస్తూ కొన్ని పెళ్లి ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. దివంగత నటి స్మితా పాటిల్ ఇంటి వెలుపల మీడియాను ఈ జంట పలకరించారు. ప్రతీక్ ఇంట్లోనే వివాహ వేడుక జరిగింది. ఇటీవల నవ వధువు ప్రియా బెనర్జీ తన ఇన్‌స్టాలో పెళ్లికి సంబంధించిన కొన్ని గ్లింప్స్‌ను షేర్ చేసారు. ఈ పెళ్లిలో ప్రతీక్ బబ్బర్ పెళ్లి మండపానికి వచ్చి ఆచారాల కోసం తన పక్కన కూర్చోవడం చూసి ప్రియా భావోద్వేగానికి గురైన క్షణానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. వివాహానంతరం నవవధూవరులు పార్టీ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ప్రతీక్ - ప్రియా పెళ్లిలో ఎంపిక చేసిన అతిథులు.. సన్నిహితులు, కుటుంబ సభ్యుల నుండి శుభాకాంక్షలను అందుకున్నారు. వేదికపై పాటల కార్యక్రమం ఆకట్టుకుంది. రకుల్ ప్రతీక్ బబ్బర్ పాపులర్ సినీకుటుంబం నుంచి వచ్చిన నటవారసుడు. రాజ్ బబ్బర్ - దివంగత నటి స్మితా పాటిల్ దంపతుల కుమారుడు. అతడి తల్లి ప్రసవ సమస్యల కారణంగా మరణించడం ఒక విషాదం. తన తల్లితో సమయం గడపకపోయినా ప్రతీక్ ఎల్లప్పుడూ ఆమెపై ఎంతో ప్రేమాభిమానాలను చాటుకుంటూనే ఉన్నాడు.



పెళ్లిలోను తన తల్లిని సంస్మరిస్తూ నివాళులర్పించాడు. ఈ పెళ్లిలో, తరుణ్ తహిలియాని రూపొందించిన కస్టమ్ వివాహ దుస్తులలో నవవధూవరులు కనిపించారు. ఎంత వస్తే హిట్? టాలీవుడ్ లో ప్రియా జోరు: టాలీవుడ్ లో పలు చిత్రాల్లో తనదైన అందం, నటనతో ఆకట్టుకుంది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్ చిత్రంలో నటించింది. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ గ్లామరస్ పాత్రలో ఆకట్టుకుంటుంది. ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడివి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియాలలోను స్పీడ్ గా ఉంది.

## తండేల్ కు మరో వారం కలిసొచ్చిందిగా!


ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య ఇప్పుడు తండేల్ సినిమా సక్సెస్ తో ఫుల్ జోష్ మీదున్నాడు. చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్వరం గ్రామానికి చెందిన కొందరి మత్స్యకారుల జీవితంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుంది. రూ.100 కోట్ల మార్క్ దిశగా పరుగులెడుతున్న తండేల్ సినిమాకు పోటీ ఏమీ లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి రన్ తో కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా నిన్న తెలుగులో రెండు సినిమాలు రిలీజ్ అయ్యాయి. అవి బ్రహ్మ ఆనందం మరియు విశ్వక్ సేన్ లైలా సినిమాలు. అయితే ఈ రెండు సినిమాలకూ బాక్సాఫీస్ వద



లైలాను మాత్రం డిజాస్టర్ గా తేల్చేశారు. దీంతో ఈ అంశం తండేల్ కు కలిసిరానుంది. బాలీవుడ్ నుంచి ఛావా రిలీజైనప్పటికీ ఆ ఎఫెక్ట్ టాలీవుడ్ లో పెద్దగా ఉండదు. ఎలాగూ తెలుగు ఆడియన్స్ సపరేట్ గా ఉంటారు కాబట్టి బాలేని సినిమాలైన బ్రహ్మా ఆనందం, లైలా సినిమాలకు వెళ్లడం కంటే అవసరమైతే మరోసారైనా తండేల్ సినిమాకే వెళ్తారు. మొతానికి ఈ రెండు సినిమాలకు మంచి టాక్ రాకపోవడంతో

# నివాస్ న్యూస్

## బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల



ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. కంటే ముందు నాగీ మరో చిత్రమా? బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటి వరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే